ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

## నేడు ఒంగోలు రానున్న బాలినేని

**ఒంగోలు, ప్రభాతవార్త**

మాజీ మంత్రి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి నేడు హైదరాబాద్ నుండి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి ఉదయం 11గంటలకు ఒంగోలులోని ఆయన నివాసానికి చేరుకుని అందరికి అందుబాటులో ఉంటారు. తదుపరి సాయంకాలం 5గంటలకు ఒంగోలు నగరం ట్రంకు రోడ్డులోని విద్యుత్ భవన్ వద్ద ఉన్న శ్రీకాటమరాజు విగ్రహం దగ్గర మోదుబోయిన సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదుకార్యక్రమానికి విచ్చేస్తారు.

## చిన్నపిల్లలకు వైద్య శిబిరం

**ఉలవపాడు, మార్చ్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని జి వి ఎస్ ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు ఆదివారం కందుకూరు శక్తి చిన్నపిల్లల హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కె.వి అశోక్ చౌదరి ఆధ్వర్యంలో చిన్న పిల్లల వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 90 మంది చిన్న పిల్లలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అంద జేశారు, వేసవి కాలంలో పిల్లలకు డీ హైడ్రేషన్ కారణంగా వచ్చే ఆటలమ్మ, చంపలమ్మ, దద్దు వంటి అంటు వ్యాధులకు పాటించవలసిన జాగ్రత్తల గురించి పిల్లల తల్లిదండ్రులకు వివరించారు.

## భగత్ సింగ్ 95వ వర్ధంతి వారోత్సవాలనీ జయప్రదం చేయండి

*- డివైఎఫ్ఐ.ఎస్ఎఫ్ఐ.ఐద్వా. పిఎన్ఎం జిల్లా కమిటీల పిలుపు*

**ఒంగోలు, ప్రభాతవార్త**



డివైఎఫ్ఐ. ఎస్ఎఫ్ఐ. ఐద్వా. పిఎన్ఎం ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారోత్స వాలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఒంగోలు లోని ఎల్బీజీ భవన్ లో కరపత్రాలు నీ ఆవిష్కరిస్తున్న నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు వలన కుటుంబాలు యువకులు నాశనం అవుతున్నారని డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు అంతంగా భగత్ సింగ్ స్ఫూర్తితో యాంటీ డ్రగ్స్ కి వ్యతిరేకంగా జిల్లాలోని అన్ని కేంద్రాలలో ప్రతిజ్ఞలో చేయాలని వాళ్లు పిలుపునిచ్చారు. దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన వర్ధంతి సందర్భంగా విద్యార్థుల యువకులు ప్రతి ఒక్కరు సమాజం మంచి కోసం డ్రగ్స్ కి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రతిజ్ఞలు చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తి తోటి దక్షకి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య.ఐద్వా జిల్లా కార్యదర్శి కే రమాదేవి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి. పిఎన్ఎం జిల్లా కార్యదర్శి సురేష్.బాలల సంఘం నాయకుడు సిహెచ్ వినోద్.డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పిఎన్ఎమ్ ఐద్వా నాయకులు కిరణ్. ఆదిలక్ష్మి. రాజా రమేష్. పేతురు.ఉబ్బ కోటేశ్వర రావు.ఇంద్రజ్యోతి.దేవా.తదితరులు పాల్గొన్నారు

## గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి యోగా ఛాంపియన్ గా ఎదిగిన శృతికి మంత్రి గొట్టిపాటి ఆర్థిక సాయం

**జె.పంగులూరు, ప్రభాతవార్త**



గ్రామస్థాయి నుండి ప్రపంచ స్థాయికి యోగా ఛాంపియన్ గా ఎదిగిన నాయిపాము శృతిని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభినందించి, ఆర్థికంగా అండగా నిలిచారు. మండలంలోని చందలూరు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గిరిజ ఆధ్వర్యంలో ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్ సెలక్షన్ ట్రైల్స్‌కు నాయి పాము శృతి ఎన్నికైనందున విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు అవసరమై నఆర్థిక సహాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజ, చందలూరు టిడిపి నాయకులు శనివారం శృతికి, కుటుంబ సభ్యులకు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిజ మాట్లాడుతూ చందలూరు గ్రామానికి చెందిన మా పాఠశాలకు విద్యార్థిని నాయపాము శృతి ఏప్రిల్ 13,14,15 తేదీల్లో హర్యానాలో జరగనున్న ఫస్ట్ వరల్డ్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2026 సెలక్షన్ ట్రైల్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపికైనందుకు ఆనందంతో తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన శృతి ఆర్థిక ఇబ్బందులు తలెత్తగా విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ తక్షణమే స్పందించి శృతికి అవసరమైన పూర్తి ఆర్థిక సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చిన మంత్రి శనివారం తమ ప్రతినిధులైన గ్రామ నేతల ద్వారా ఆ మొత్తం నగదును శృతికి మరియు ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ మంత్రి ఎప్పుడూ ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు ప్రాధాన్యత అందిస్తున్నారన్నారు. శృతి వంటి గ్రామస్థాయి విద్యార్థిని అంతర్జాతీయ స్థాయికి ఎంపికవ్వడం మన అద్దంకి నియోజకవర్గానికి, ఆంధ్ర రాష్ట్రానికే గర్వకారణమని, శృతికి యోగ పట్ల ఆసక్తిని గుర్తించి, ఆమెకు తగిన శిక్షణనిచ్చి ప్రోత్సహిస్తున్న పీడీలు కె.ప్రతిమ, మధుమూర్తి మరియు ఉపాధ్యాయుల కృషి అభినందనమైనదన్నారు. తమ కుమార్తె ప్రతిభను గుర్తించి ఆర్థికంగా ఆదుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు శృతి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మురుకొండ సుబ్బారావు, అడ్డగడ్డ సుబ్బయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు నార్నే తాతయ్య, అజిత్ ట్రస్టు చైర్మన్ వడ్డవల్లి వీరనారాయణ, విశ్రాంతి ఉపాధ్యాయుడు రాధాకృష్ణ తదితర నాయకులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని రొయ్యు చెరువులు సాగు

**కొత్తపట్నం, ప్రభాతవార్త**



మండలంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని రొయ్యల చెరువులను సాగు చేస్తున్నారు. విపత్తుల సమయంలో విపత్తులు సంభవించినప్పుడు చెరువులు కట్టలు పెద్ద ఎత్తున వేయడంతో వర్షపు నీరు సముద్రంలోకి వెళ్లకుండా గ్రామాల ముప్పుకు కారణంగా ఉంటున్నాయని దీనిపై ప్రభుత్వం రెవెన్యూ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆక్రమించుకొని రొయ్యలు సాగు చేస్తున్న కారణంగా ఆయా ప్రాంతాలలో ఉన్న చిన్న సన్నగా రైతులు భారీగా నష్టపోతున్నారు. రొయ్యల పంట తీసే సమయంలో ఉప్పు నీరు పంట పొలాలకు చేరడంతో ఉప్పుసవుడుగా మారి పంట పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదర్తి రెవెన్యూ పరిధిలో 81/ఎ 81 / బి సర్వే నెంబర్లు నేటికీ రొయ్యల చెరువు కొత్తగా చదువుతున్నారని అధికారులు వస్తూపోతున్న కూడా ఎలాంటి స్పందన లేకుండా ఉందని పట్టినట్టు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతు న్నారు. పాతపాడు రెవెన్యూ పరిధిలో 522 బై ఏ అల్లూరు ఆలూరు బీరంగుంట మొటిమల గుండమాల గాదిపాలెం గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 1500 ఎకరాలు రొయ్యల చెరువులు సాగుబడి చేస్తున్నారని ఆ ప్రాంతాలలో వచ్చిన వ్యర్థాలు వలన మత్స్యకారులకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని ఆ నీరు సముద్రంలో కలవడం వలన చిన్న చిన్న చేపలు మృత్యువాత పడు తున్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివలన రాబోయే రోజుల్లో మత్స్యకారుల కు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని తెలియజేస్తున్నారు. ఆక్రమణదారులపై జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజలకు జరుగుతున్న నష్టాన్నిపరిశీలించి ఆక్రమితదారులపై చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీ వల్లూరమ్మ వారికి బంగారం హారం సమర్పణ

**ఒంగోలు, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం వల్లూరు గ్రామం నందు వేంచేసి ఉన్న శ్రీ వల్లూరమ్మ వారికి అలంకరణ నిమిత్తం ఒంగోలు పట్టణానికి చెందిన గోపి రవి, ధర్మపత్ని పద్మ బంగారు హారం, ముక్కెర మరియు ముక్కుపుడకలను (86 గ్రాములు) వాటి విలువ సుమారుగా 10 లక్షలు గా ఉంటుంది. దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జ శ్రీనివాసులు, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి బి.రమేష్

# పేరుకే పెద్దాసుపత్రి, ప్రభుత్వ ధర్మాసుపత్రి

- *లోపలంతా డొల్లే.. ఎప్పుడు చూసిన లొల్లే*
- *పేద, మధ్య తరగతి ప్రజలకు మర్యాదివని సిబ్బంది*
- *అక్కడ రోగులకు అన్ని అరకొరే*
- *అత్యవసర వైద్యానికి ఇతర ప్రాంతాలకు రెఫర్*
- *సమస్యలతో స్వాగతం పలుకుతున్న ప్రభుత్వ వందపడకల ఆసుపత్రి*

**యర్రగొండపాలెం, మార్చి 22, ప్రభాతవార్త**




యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి పేరుకే 100 పడకల పెద్ద ఆసుపత్రి కాని 30 పడకల ఆసుపత్రి తీరుగానే కొనసాగుతున్న వైనం అక్కడి రోగులకు అన్ని అరకొర, దాంతో పాటు ఇక్కడి వైద్యులు, సిబ్బందితో ఉన్నంత నిర్లక్ష్యం మరి ఎక్కడ ఉండదని ఆసుపత్రికి వివిధ వ్యాధులతో వచ్చే రోగులు, వారి బంధువులు మాట్లాడుకోవడంతో తెలుస్తుంది. కొన్నేళ్లుగా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే రోగుల సంఖ్య పెరుగుతున్నప్పటికి, వైద్యులు, సిబ్బంది తీరులో మార్పు కనపడటం లేదు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే వారంతా పేద, కడు పేద, నిరుపేద, మధ్య తరగతి వారే. ఇక్కడ ఉచితంగా వైద్యం అందుతుందని వస్తే, రోగులకు అంతంత మాత్రంగా వైద్య సేవలు అందుతున్నాయి. వైద్యం సంగతి దేవుడెరుగు జవాబుదారి తనంతో ఉండే సరైన అధికారి లేకపోవడం, నర్సులను, సిబ్బందిని నియంత్రించలేక పోవడంతో నిర్లక్ష్యం రాజ్యమేలుతుందని పలువురు విమర్శిస్తున్నారు. ఆసుపత్రికి రోజుకు 200 నుంచి 300 వరకు ఓపీ నమోదు జరుగుతున్నట్లు తెలుస్తుంది. ముఖ్యంగా వైద్యులు కూడా సమయపాలన పాటించకపోవడంతో యథా రాజా తథా ప్రజా అన్న చందంగా దిగువ స్థాయి సిబ్బందికి భయం లేకుండా పోయిందని రోగులు వైద్యుల తీరును తప్పుపడుతున్నారు. సూపర్ డెంట్ ఉన్న నిధుల దుర్వినియోగంతో పాటు పారిశుధ్య కార్మికుల విషయంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇటీవలే పారిశుధ్య కార్మికుల నియమకాలలో అవినీతికి పాల్పడి వారి నుంచి డబ్బులు వసూళ్లు చేసినట్లు పారిశుధ్య కార్మికులు ఏకంగా ఎస్సీ కమీషన్‌కే ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. విషయం ఇక్కడి పాలకులకు పై అధికారులకు తెలిసిన పట్టించుకునే వారు లేకపోవడంతో ఆసుపత్రి ఇష్టారాజ్యంగా కొనసాగుతుంది. ఆసుపత్రిలో ఏ సెక్షన్ పరికించిన సిబ్బంది కనపడరు. ఎక్కడ చూసిన విద్యార్థులు, పట్టణంలోని లు ఒకేషనల్ కాలేజీలలో నర్సు కోర్సులు చదివే విద్యార్థులు, విద్యార్థినులతో కిక్కిరిసి పోతుంది. ఇక్కడ విధులు నిర్వహించాలంటే ప్రతి విద్యార్థి 6 వేల రూపాయలు ఆసుపత్రికి చెల్లించాలనే నిబంధన కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. ఈ విద్యార్థి మా లోకాలకు ఎవరితో ఏ విధంగా మాట్లాడాలో తెలియని పరిస్థితులలో ఆసుపత్రిని నడుపుతున్నారంటే నమ్మశక్యం కాని విషయం. ఓపీ చీటి రాసే దగ్గర నుంచి మొదలు రక్త పరీక్షల దగ్గర కట్లు కట్టే దగ్గర ఇంజక్షన్లు వేసే దగ్గర ఎక్కడ చూసిన వీరే ఉంటారు. ఎవరైన గొడవ పడితే ఆసుపత్రికి వచ్చే రోగులు మీరొక్కరే కాదు చాలా మంది వస్తుంటారు. అంటు ఎదురు తిరుగుతుండడంతో పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల జరిగిన జాతీయ మహిళ దినోత్సవం ముగిసిపోయిన తరువాత మరుసటి రోజు జరుపుకున్న సిబ్బంది ఆట పాటలతో డీజే డాన్సులతో ఆసుపత్రి మార్మోగి పోయిన విషయం తెలిసిందే. పేరుకు పెద్దాసుపత్రే గాని లోపల ఏమిట లేదని నిండు నిర్లక్ష్యంగా ఉందని ఈ విషయంలో పై అధికారులు పర్యవేక్షించి పరిస్థితులను దారిలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# గ్యాస్ కొరతతో దయనీయంగా మారుతున్న జీవితాలు

## - చితికిపోతున్న చిరు వ్యాపారులు!

**ఒంగోలు కలెక్టరేట్, ప్రభాతవార్త**

ఒంగోలు నగరంలోని రంగరాయుడు చెరువు సమీపంలో ఓ కుటుంబం ఉదయం పూట అల్పాహారం అమ్ముకుంటూ జీవించేవారు. ప్రస్తుతం గ్యాస్ కొరతతో ఆ కుటుంబం పరిస్థితి తలకిందులైంది.సంతమాగులూరు అడ్డరోడ్డులో బండ్లపై ఆహార పదార్థాలు విక్రయించేవారు సగానికి సగం మూసేశారు. ఏం చేయాలో దిక్కుతోచక దిక్కుతోచని పరిస్థితిలో ఆకలి కేకలతో అలమటిస్తున్నారు. ఎక్కడో జరుగుతున్న యుద్ధం ఇక్కడ ఎందరినో రోడ్డున పడేసింది. పెద్ద పెద్ద హోటళ్లలో తినలేని సామాన్యులు రోడ్డు పక్కన బండ్లపై విక్రయించే అల్పాహారంతో కడుపు నింపుకొంటారు. అవన్నీ ఇప్పుడు ఒక్కొక్కటిగా మూత పడుతుండటంతో పేదలు సైతం ఆకలితో అలమటిస్తున్నారు. టీస్టాల్స్ నిర్వాహకులు ఇండక్షన్ స్టౌవ్లు వినియోగిస్తున్నారు. అల్పాహారం విక్రయించేవారు మరో మార్గం లేక మూసేస్తున్నారు. ఎప్పటి నుంచో హోటల్స్ నడిపేవారు మాత్రం కట్టెలతో వండుతున్నారు. నిర్వహణ భారం పెరగడం, గ్యాస్ అధిక ధర వెచ్చించి కొనుగోలు చేయాల్సి రావడంతో ఒక్కో ప్లేట్ టిఫిన్కు రూ.5 నుంచి రూ.10 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. భోజనాలు ధరలు సైతం పెంచేశారు. ప్రముఖ హోటల్స్లో ధరలు భారీగా పెంచేశారు. రూ.350కు విక్రయించే బిర్యానీ కాస్త రూ.450 వరకు విక్రయిస్తున్నారు.సాంబారు తయారు చేసేందుకు అధిక సమయం మరగించాల్సి రావడంతో గ్యాస్ వినియోగం భారీగా ఉంటుందనే ఉద్దేశంతో చాలా హోటళ్లలో సాంబారు ఇడ్లీకి స్వస్తి పలుకుతున్నారు. ఇడ్లీ, దోసెలు తప్ప ఇతర టిఫిన్ రకాలు తగ్గించేశారు. తయారైనవి ఇంతకు ముందు మధ్యాహ్నం వరకు అమ్ముతుండేవారు. ప్రస్తుతం ఒక్కొక్కటిగా మూతపడుతుండటంతో ఉదయం పూట రెండు మూడు గంటల వ్యవధిలోనే మూతపడుతున్నాయి. ఒకప్పుడు రూ.2 వేలు విక్రయించే వాణిజ్య సిలిండర్ ఇప్పుడు రూ.4 వేలు పైనే విక్రయిస్తున్నారు. పైగా సమయానికి దొరక్కపోవడంతో మరో దారిలేక హోటళ్లను మూసేస్తున్నారు. సాయంత్రం పూట నూడిల్స్ విక్రయించేవారిదీ అదే పరిస్థితి. అద్దెకు తీసుకొని నడిపేవారు నెలాఖరుకు అద్దె ఎలా చెల్లించాలని ఆందోళన చెందుతున్నారు.



## బేస్తవారిపేటలో వ్యక్తి దారుణ హత్య

**- మామపై అల్లుడు కత్తితో దాడి**

**బేస్తవారిపేట (కంభం), మార్చి 22, ప్రభాతవార్త**



మార్కాపురం జిల్లా బెస్తవారిపేట పట్టణంలోని గాంధీబజార్‌లో వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘ టన ఆదివారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన సత్తాబి పెద్ద కుమారుడు రాజా హుస్సేన్, చిన్న కుమారుడు ఖాజావలి, కుటుంబానికి చెందిన రాజా హుస్సేన్ కుమార్తెను పొదలకుంట పల్లె గ్రామానికి చెందిన వలి అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేశారు. రాజా హుస్సేన్ అల్లుడు వలి గత కొన్ని రోజులుగా తన భార్యను వేధిస్తున్నట్లు తెలుసుకుని ఈ విషయంపై రాజా హుస్సేన్, ఖాజా వలిలు పలుమార్లు అతనిని హెచ్చరించారు. దీంతో వలి వారిపై కక్ష పెంచుకొని ఆదివారం మధ్యాహ్న సమయంలో ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రలో ఉం డగా, వెనుక గది ద్వారం నుండి ఇంట్లోకి ప్రవేశించి వలి ఖాజావలిపై కత్తితో దాడి చేసిహత్య చేశాడు. అనంతరం అక్కడి నుండి పారిపోతుండగా రాజా హుస్సేన్ కనిపించడంతో అతని పైనా కూడా కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఘటన అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు ఖాజావలికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# కొండెక్కిన కోడి.. కిలో మాంసం రూ.360

**ఒంగోలు, ప్రభాతవార్త**

బాయిలర్ కోడి కొండెక్కింది. మాంసం ధరలు చుక్కల్లోకి చేరాయి. మొన్నటి వరకు కిలో రూ.160- 180 ఉంటే ప్రస్తుతం రూ.340కి చేరింది. స్కిల్‌లెస్ కిలో రూ.360కి విక్రయిస్తున్నారు. ఒక ధాన ధరలు పెరగడం, మరో పక్క వేసవి సమీపిస్తుండడంతో కోళ్ళ ఉత్పత్తి తగ్గడమే ఇందుకు గల కారణం. గతంలో కోడి పిల్లల రేటు హేచరీస్‌లో రూ.30నుంచి రూ.40ల వరకు ఉంటే ప్రస్తుతం రూ.60కి చేరింది. దీనికి తోడు కోడి మాంసం వల్ల బర్డ్ ఫ్లూ వస్తుందన్న ప్రచారంతో పౌల్ట్రీ రైతులు బ్రాయిలర్ కోళ్ళను పెంచేందుకు ఆసక్తి చూపడం లేదు. దీంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది. ఇదిలా ఉంటే యుద్ధ ప్రభావంతో విదేశాలకు ఎగుమతులు నిలిచిపోవడంతో పెరిగిన దానా ధరలతో గుడ్డు ఉత్పత్తి వ్యయం రూ.4.25 పైసలు ఉంటే ధర రూ.4.15పైసలు మాత్రమే ఉండడంతో రైతులు నష్టపోతున్నారు. మరో పక్క దాన ధర టన్ను రూ.35వేల నుంచి రూ.41వేలకు పెరిగింది. కరోనా కాలంలో తప్ప గత రెండు సంవత్సరాల్లో ప్రస్తుతం ఉన్న ధర ఎప్పుడు లేదు. గత ఫారాల వద్ద లైవ్ కోడి ధర కిలో వంద రూపాయలు ఉంటే ప్రస్తుతం రూ.170 నుంచి రూ.190వరకు పలుకుతుంది. దీంతో మాంసం ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెప్పున్నారు. అనేక చోట్ల కిలో చికెన్ రూ.400ల వరకు విక్రయిస్తున్నట్లు సమాచారం. చికెన్ డిమాండ్‌కు తగ్గట్టుగా ఉత్పత్తి లేదు. వేసవి సమీపిస్తుండడంతో ఉష్ణోగ్రతలు అధికమైతే ఫారాలలో ఉన్న కోళ్లు కూడా ఉక్కపోతకు గురై మృత్యువాత పడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని రైతులు చెప్పున్నారు.



# పెద్దనాన్న ఆశయ సాధనే లక్ష్యం

*- హనుమంతరావు వర్ధంతి కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి కుటుంబ సభ్యులు*

*- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్*









**బల్లికురవ, మార్చి 22, ప్రభాతవార్త**

సామాన్య మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి, మాట కోసం, మడమ తిప్పని రాజకీయ నేతగా, అత్యున్నత పదవులను, తన వ్యాపారాలను తృణ ప్రాయంగా భావించి, పేద ప్రజల సంక్షే మమే లక్ష్యంగా ముందుకు సాగిన ఘన పాటి గొట్టిపాటి వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా కొనసాగాయి. అలనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా, నిష్కలంక ప్రజాసేవకుడిగా ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చటమే తన రాజకీయ జీవన పయనంలో ఉత్తమ లక్ష్యాలుగా ఎంచుకుని, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు పాటుపడ్డారు. గొట్టిపాటి హనుమంతరావు 29వ వర్ధంతి వేడుకలు అద్దంకి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. యద్దనపూడిలోని హనుమంతరావు ఘాట్



వద్ద, రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఝాన్సీ దంపతులు, గొట్టిపాటి భరత్ కుమార్, గొట్టిపాటి కమల్ కిషోర్, గొట్టిపాటి హర్షవర్ధన్, ఇతర కుటుంబ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో హనుమంత రావు, ఎన్టీఆర్, గొట్టిపాటి నరసయ్య విగ్రహాలకు పూలమాలలు వేసి వారి ఘన కీర్తిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జీవితాంతం నమ్మిన సిద్ధాంతా నికి కట్టుబడి, రాజకీయాల్లో విలువలు పాటిస్తూ, నమ్ముకున్న ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడిన నిఖార్సైన ప్రజా నాయకులు హనుమంతరావు అని గుర్తు చేశారు. తన నిరాడంబర వ్యక్తిత్వం, నిస్వార్థ సేవా గుణంతో ఉమ్మడిప్రకాశం జిల్లా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వారు చూపిన మాటలో, పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నిరం తరం శ్రమిస్తానని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా యద్దన పూడిలో మంత్రి కుటుం బ సభ్యులకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.

6_6.qxd 3/22/2026 11:16 PM Page 1



# జనహృదయ నేత గొట్టిపాటి

## - క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు



**బల్లికురవ, మార్చి 22, ప్రభాతవార్త**
మాజీ మంత్రి గొట్టిపాటి హనుమంతరావు 29వ వర్ధంతి వేడుకలు ఆదివారం మండలంలో ఘనంగా నిర్వహించారు. బల్లికురవ నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్, గొట్టిపాటి విగ్రహాలకు మండల పార్టీ నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్‌చార్జి మలినీడి గోవిందరావు మాట్లాడుతూ తాను నమ్మిన సిద్దాంతం కోసం, కార్యకర్తల సంక్షేమం అభివృద్ధి కోసం, విలువలతో కూడిన రాజకీయాలను నడిపి, పదవులకే వన్నెతెచ్చిన ఘనపాటి గొట్టిపాటి హనుమంతరావు అన్నారు. రాష్ట్ర రాజకీయాలలో విలక్షణమైన రాజకీయ నేతగా, ప్రసిద్ది చెందారన్నారు. 1945 జూన్ 6న యద్దనపూడిలోని ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి, ప్రజల సంక్షేమం కోసం చివరి క్షణం వరకు పోరాడిన ఘన కీర్తి గొట్టిపాటి హనుమంతరావుది అన్నారు. ఏఎంసీ వైస్ చైర్మన్ దేవినేని నరేంద్ర మాట్లాడుతూ పదవిలో ఉన్న, లేకున్నా ప్రజా సమస్యలే పరమావధిగా భావిస్తూ, రాజకీయాలకు వన్నె తెచ్చిన ఘన కీర్తి గొట్టిపాటి హనుమంతరావుది అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు దూళిపాల హనుమంతరావు మాట్లాడుతూ గొట్టిపాటి ఆశయ సాధన కోసం కార్యకర్తలు క్రమశిక్షణ కలిగిన సైనికుల వలె పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, దూళిపాల వెంకట్రావు, గొట్టిపాటి శంకర్, సర్పంచ్ వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల ఆవుల క్షేత్ర సందర్శనం



**బల్లికురవ, మార్చి 22, ప్రభాతవార్త**
ఆత్మ ఆధ్వర్యంలో మండలంలోని కూకట్లపల్లి గ్రామంలోని క్షేత్రశాలకు విజ్ఞాన యాత్ర నిర్వహించారు. అన్నదాతలకు ఆదివారం దేశవాలి ఆవుల క్షేత్ర సందర్శన, సేంద్రియ వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు దేశ వాలి ఆవుల ప్రాముఖ్యతను, అత్యధిక లాభాలు అందించే విధానాలను క్షేత్రశాల సిబ్బంది ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారులు ఆర్.పావని కుమారి, పి.పరమేశ్వరరావు, ఆత్మ ఏటీఎం రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

## - సీపీఐ పామూరు మండల కార్యదర్శి పి.ప్రభాకర్

## - 24న రాష్ట్ర వ్యాప్తం ఆందోళన విజయవంతం చేయాలి



**పామూరు, మార్చి 22, ప్రభాతవార్త**
రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి ఇల్లు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ పామూరు మండల కార్యదర్శి పి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఈనెల 24న రాష్ట్ర వ్యాప్తంగా జరుగునున్న ఆందోళన కార్యక్రమాల గోడ పత్రికలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ పామూరు మండల కార్యదర్శి పి.ప్రభాకర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి రాగానే పేదలకు ఉన్న స్థలాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ ఊసే మరచారని ఆయన ఎద్దేవం చేశారు. గ్రామాల్లో పేదలకు మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు మంజూరు చేయాలని, ఇల్లు కట్టుకునే వారికి 5 లక్షలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికి పెన్షన్లు మంజూరు చేయాలని, దళితులకు సాగుభూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ ఇంజన్ సర్కార్ అనే మాటలకే కాదు చేతల్లో కూడా చూపించాలని పేదరికం నిర్మూలించాలని ఆయన కోరారు. 24వ తేదీ అన్ని మండల కేంద్రాల వద్ద పేదలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నామని ప్రజలందరూ ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొని ఈ సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలని కోరారు. టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు అందజేయాలని అన్నారు. రాష్ట్రంలో నిర్మాణంలో నిలిచిపోయిన ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ఇప్పటికి ఒక్క పెన్షన్ మంజూరు చేసిన దాఖలాలు లేవని వెంటనే పెన్షన్‌ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సహాయక కార్యదర్శి పి.మస్తాన్‌రావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి వజ్రాల సుబ్బారావు,ఆకుల మోహన్‌రావు, దేవ కుమార్,నారాయణ,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశు సంరక్షణే ధ్యేయం...

## - ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి





**మార్కాపురం, మార్చి 22, ప్రభాతవార్త**
పశు సంరక్షణే ధ్యేయమని ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి స్పష్టంచేశారు. మార్కాపురం మండలంలోని చింతగుంట గ్రామంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ,మార్కాపురం వారి ఆధ్వర్యంలో పశువర్ధకశాఖ వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత పశు వైద్యశిబిరంలో ఏఎంసి చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డిముఖ్య అతిథిగాపాల్గొని మాట్లాడారు . పశుపోషకులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందన్నారు. ఎన్ని కష్టాలు ఉన్న ఎంత లోటు బడ్జెట్ ఉన్న పశుపోషకుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. మార్కాపురం హార్టికల్చర్ హబ్‌గాతయారు చేయడమే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పశువర్ధక శాఖ అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

# ఐజేయూ జాతీయ ప్లీనరీని విజయవంతం చేయాలి

## - ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు




**మార్కాపురం టౌన్, మార్చి 22, ప్రభాతవార్త**
ఈ నెల 27, 28, 29 తేదీల్లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగనున్న ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) 11వ జాతీయ ప్లీనరీని విజయవంతం చేయాలని ఏపీయూడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో ఐజేయూ శాఖలు కలిగి 30 వేల సభ్యత్వంతో కొనసాగుతోందన్నారు. ఈ ప్లీనరీ అత్యంత ముఖ్యమైన దశలో రాష్ట్రంలో జరుగుతోందన్నారు. 29 రాష్ట్రాల నుంచి 350 మంది ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో పాటు పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు హాజరై సందేశానిస్తారన్నారు. దేశంలో మీడియా స్థితిగతులపై ప్లీనరీలో చర్చించి కీలకమైన నిర్ణయాలు తీసుకోనున్నారన్నారు. ప్రధానంగా జర్నలిస్టులకు వృత్తిపరమైన రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి, రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యంపై, ఎలక్ట్రానిక్, వెబ్, డిజిటల్ మీడియాకు ప్రత్యేక చట్టం తదితరాలపై చర్చ జరుగుతుందన్నారు. ఆయా రాష్ట్రాల్లో మీడియా స్థితిగతులపై కూడా చర్చించి పలు నిర్ణయాలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనేక అంశాలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు కార్యాచరణను బజేయూ ప్రకటిస్తుందన్నారు. ఐజేయూ నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ ఈ సందర్భంగా చేపట్టనున్నట్లు తెలిపారు.34 సంవత్సరాల తర్వాత ఇంతటి భారీస్థాయి ప్లీనరీ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్లో జరుగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఏపీయూడబ్ల్యుజే, అనుబంధ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్నపత్రికల అసోసియేషన్, ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ నాయకులు, సభ్యులు భారీగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. విలేకరుల సమావేశంలో ఏపీయూడబ్ల్యుకే జిల్లా అధ్యక్షులు ఎన్వీ రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు డి.మోహన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ బాజీవలి తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మార్కాపురం జిల్లా నూతన అధ్యక్ష,

# కార్యదర్శులుగా టీ ఆవులయ్య, డీకేఎం రఫీ




**మార్కాపురం టౌన్, మార్చి 22, ప్రభాతవార్త**
సిఐటియు మార్కాపురం జిల్లా ప్లీనం సమావేశంలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మార్కాపురం జిల్లా నూతన అధ్యక్షులుగా టి ఆవులయ్య, ప్రధాన కార్యదర్శిగా డీకేఎం రఫీ కోశాధికారిగా గోగులమూడి చెన్నకేశవులు, ఉపాధ్యక్షులుగా పి కేశవరావు, మల్లేశ్వరి, కే సుబ్బరాయుడు, ఎన్ వెంకటేశ్వర్ రెడ్డి, కార్యదర్శులుగా ఆర్ మాలకొండయ్య, పి రూబెన్, ఎస్కే అన్వర్, బాలమ్మ, ఎస్కే పీరావలి, డి రుతమ్మ, 13 మందితో కార్యదర్శి వర్గంగా మరియు 21 మంది జిల్లా కమిటీ సభ్యులను సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ఉమామహేశ్వరరావు ప్రతిపాదించగా ప్లీనం సమావేశానికి హాజరైన ప్రతినిధులు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్లీనం సమావేశంలో వెనుకబడిన నిత్యం వలసల ప్రాంతమైన మార్కాపురం జిల్లాలో ప్రభుత్వం పరిశ్రమ నెలకొల్పి కార్మికులకు ఉపాధి సౌకర్యాలు కల్పించాలని, సంక్షోభంలో ఉన్న డిజైన్ స్లేట్ పరిశ్రమపై ప్రభుత్వ పన్నులు తగ్గించి, స్వదేశీ వాడకం పెరిగే విధంగా ప్రభుత్వం ప్రోత్సహించాలని, కనిగిరి ప్రాంతంలోని నిమ్జ్ లో వెంటనే పరిశ్రమలను ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి కల్పించాలని, టిడిపి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు స్కీం వర్కర్లకు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత, వేతనాలు పెంచాలని, వెలిగొండ ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని, తీర్మానాలను సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి ఆవులయ్య ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డి సోమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మార్కాపురం జిల్లా కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**మార్కాపురం, మార్చి 22, ప్రభాతవార్త**
మార్కాపురం కలెక్టరేట్లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో స్పష్టంగా రాసుకొని అధికారులకు అందజేయాలని కోరారు. మార్కాపురం జిల్లాలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఘనంగా బైబుల్ ఎగ్జిబిషన్

**మార్కాపురం, మార్చి 22, ప్రభాతవార్త**
మార్కాపురం పట్టణంలోని ఎబిఎం కాంపౌండ్‌లో గల తెలుగు బాప్టిస్ట్ టౌన్ చర్చిలో ఆదివారం ఉదయం బైబిల్ ఎగ్జిబిషన్‌ను సండే స్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు దేవరకొండ సామెల్, పులుకూరి జయరాములు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు, సండే స్కూల్ విద్యార్థులు తయారుచేసిన బైబిల్ ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలిగి తీసేందుకు ఇలాంటి ఎగ్జిబిషన్లు దోహదపడతాయన్నారు. చర్చి పాస్టర్ అమృత తేజ్ మాట్లాడుతూసండే స్కూల్ విద్యార్థులు చిన్నప్పటినుండే బైబిల్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ సూపరింటెంట్ గంగాభవాని, విబిఎస్ డైరెక్టర్ గండి సుస్మిత, సండే స్కూల్ టీచర్లు టీ.లావణ్య, డాక్టర్ జి లీనా గ్రేస్, లావణ్య సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి

## - కాపు, బలిజ సంఘ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్




**మార్కాపురం టౌన్, మార్చి 22, ప్రభాతవార్త**
సంకుల మల్లయ్య హత్యకు కారకులైన నిందితులను, హత్యకు సహకరించిన వారిని కఠినంగా శిక్షించాలని కాపు, బలిజ సంఘ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. ఇటీవల హత్యకు గురై మృతిచెందిన మార్కాపురం మండలం, ఇడుపూరు గ్రామానికి చెందిన సంకుల మల్లయ్య కుటుంబ సభ్యులను కాపు, బలిజ సంఘ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు చందు జనార్ధన్, జిల్లా అధ్యక్షులు కొక్కిరాల సంజీవ్ కుమార్‌లు ఆదివారం పరామర్శించారు. అనంతరం బలిజ సంఘం నాయకులు, సభ్యులతో స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో చందు జనార్ధన్ మాట్లాడుతూ మల్లయ్య హత్యపై పూర్తి విచారణ జరపాలని, కుట్రదారులను, హత్యకు సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్టేషన్ సిబ్బందిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన న్యాయం జరగకపోతే మార్కాపురంలో భారీఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు ఎన్.వి.సురేష్, విజయరావు నరసింహారావు, ఇనుపగోళ్ళ వెంకటేశ్వర్లు, మేడిద రంగస్వామి, సుంకర ఓబయ్య, ఆకుల గిరి, సంకుల సుబ్బరాయుడు, బాదంశెట్టి బాలకోటయ్య, సంకుల భగవాన్, కంభం వెంకట రమణ,పిన్నెబోయిన శ్రీనివాసరావు, సంకుల మల్లికార్జునరావు, చాబోలు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంటి గంగా భవానీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**తాళ్లూరు, మార్చి 22, ప్రభాతవార్త**
మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని సోమవరప్పాడు గ్రామం లో వెలిసిన జిల్లా లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య క్షేత్రం గుంటి గంగా భవానీ అమ్మవారికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారిలు మెట్టెల బాలరాజు, పుచ్చకాయల విజయ లక్ష్మి అమ్మవారి మూల విరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకుడు ఎన్.కామేశ్వరశర్మ,అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన,గోత్రనామాలు పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు,పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా తో పాటు పలు జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.భక్తులు పొంగళ్లు పెట్టి,జంతు బలులిచ్చి మొక్కులు చెల్లించారు.ఆలయ ప్రక్కన ఉన్న పుట్ట, నాగ శిలలకు భక్తులు పూజలు చేశారు. అమ్మవారి దర్శించుకున్న భక్తులకు ఆలయ అన్నదాన సత్రంలో అన్నదానం చేశారు.భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో నర్రా నారాయణ రెడ్డి,ఆర్ఏ కాటూరి ప్రసాదు, సిబ్బంది పర్యవేక్షించారు.

# 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి




**మార్కాపురం, మార్చి 22, ప్రభాతవార్త**
30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, 12వ పిఆర్సి కమిషన్ ని నియమించి జూలై 2023 నుండి పి ఆర్ సి, ఐఆర్ వర్తింపజేయాలని ఏపీటీఎఫ్ మార్కాపురం జిల్లాశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్‌నాయబ్ రసూల్, కె మల్లికార్జునరావు డిమాండ్ చేశారు. మార్కాపురం జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన మార్కాపురం జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, ప్రతి ఆరు నెలలకు మంజూరు చేయవలసిన కరువు భత్యం గాని, ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన సౌలభ్యాలు, సరెండర్ లీవులు ఏవి సకాలంలో చెల్లించడం లేదని తెలియజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కె మల్లికార్జునరావు మాట్లాడుతూ 11వ పిఆర్సి బకాయిలు ఇంతవరకు చెల్లించలేదని, 12వ పిఆర్సికి సమయం రెండు సంవత్సరాలు గడిచిపోయిన ప్రభుత్వం ఇంతవరకు పట్టి పట్టనట్టుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు పి రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల వ్యవస్థలో 117 జీవోను రద్దు చేసినట్లుగా చెబుతున్న ప్రభుత్వం అదే విధమైన జీవో 19, 20 లు తీసుకువచ్చి ఒకటో తరగతి నుంచి కూడా 10వ తరగతి వరకు ఒకే పాఠశాలలో విద్య కొనసాగిస్తున్నారనీ, ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరత ఉన్నా నెల నెల పదోన్నతులు నిలిపివేయడం వలన ఆ ఖాళీలు భర్తీ కావడం లేదన్నారు. ఈ సమావేశంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు టి సుబ్బరాయుడు, కె తిరుమల, టి రామారావు, పి సి వెంకటేశ్వర్లు, జె ఆనందరావు,జి.రామక్రిష్ణ, బి సీహెచ్ రంగ స్వామి, జె రాఘవేంద్ర రావు, సీహెచ్ శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు యస్ నారాయణరెడ్డి, టీ శ్రీనివాసులు, ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు యం.కోటేశ్వరరావు, ఆడిట్ కమిటీ సభ్యులు జి శోభన్ బాబు, బి శ్రీనివాస నాయక్, మచ్చ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దోర్నాల హైవే టోల్‌ప్లాజాకు జమ్మిదోర్నాల పేరు వద్దు

## - హసనాబాద్ పేరు పెట్టాలని టోల్‌ప్లాజా వద్ద హసనాబాద్ గ్రామస్తుల ధర్నా




**పెద్దదోర్నాల, మార్చి 22, ప్రభాతవార్త**
దోర్నాల వద్ద నూతనంగా నిర్మించిన నేషనల్ హైవే టోల్ ప్లాజాకు జమ్మి దోర్నాల పేరు వద్దని, హసనాబాద్ పేరు పెట్టాలని డిమాండ్ చేస్తూ హసనాబాద్ గ్రామస్తులు ఆదివారం ఆందోళనకు దిగారు. తమ గ్రామానికి గుర్తింపు రావాలనే ఉద్దేశంతో హైవే రోడ్డుకు భూములు ఇచ్చామని నూతనంగా నిర్మించిన టోల్ ప్లాజాకు హసనాబాద్ పేరునే పెట్టాలని టోల్ ప్లాజా వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. వర్షం కురుస్తున్నప్పటికి గ్రామస్తులు వెనుకడుగు వేయకుండా తడుస్తూనే నిరసన కొనసాగించారు. సమాచారం అందుకున్న ఎస్సై ఎస్.వెంకట రమణయ్య సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్.వెంకట రమణయ్య గ్రామస్తులతో చర్చించారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కారం చేసుకోవాలని,ట్రాఫిక్ సమస్యను సృష్టించకూడదన్నారు.తాము కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రామస్తులు ధర్నాను విరమించారు.ఈ సందర్భంగా దోర్నాల ఎంపీపీ గుమ్మా పద్మజ భర్త గుమ్మా ఎల్లేషు యాదవ్, హసనాబాద్ గ్రామస్తులు టోల్ ప్లాజా నిర్మిస్తామంటే భూములు ఇచ్చారని, నేషనల్ హైవే అథారిటి అధికారులు టోల్ ప్లాజాకు జమ్మి దోర్నాల పేరు పెట్టడం భావ్యం కాదని, అలా జరిగితే భవిష్యత్తులో గ్రామస్తులంతా కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు.





# ఎడవల్లి హైవేపై వాహనాల తనిఖీ

**రాచర్ల, మార్చి 22 ప్రభాతవార్త**
మండలంలోని ఎడవల్లి హైవేపై రాచర్ల ఏఎస్ఐ వెంకటేశ్వర్లు ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ రూల్స్ పాటించని, నిబంధనలకు విరుద్ధంగా తిరిగే వాహనాలకు జరిమానా విధించారు ఈ సందర్భంగా వాహన చోధకులతో ఆయన మాట్లాడుతూ వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రభుత్వం కొత్త రూల్స్ అమల్లోకి తెచ్చిందని, వాటిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో పోలీసులు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్పిజి బుకింగ్ స్కామ్ అలర్ట్

## - నకిలీ ఎల్పిజి బుకింగ్‌లపై పోలీసుల హెచ్చరికలు

## - ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎస్సై ఎస్.వెంకట రమణయ్య సూచన

**పెద్దదోర్నాల, మార్చి 22 ,ప్రభాతవార్త**
ప్రస్తుతం కొనసాగుతున్న ఎల్పిజి సిలిండర్ల కొరత కారణంగా, ప్రజలలో నెలకొన్న భయాందోళనలను ఆసరాగా చేసుకుని మోసగాళ్లు నకిలీ ఎల్పిజి బుకింగ్ వెబ్‌సైట్లు, లింకులు సృష్టిస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు గ్యాస్ కొరత మోసాలపై పోలీసులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. వాల్ పోస్టర్ ప్రచారంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు.గ్యాస్ కొరత ఏర్పడిందని, నకిలీ ఎల్పిజి గ్యాస్ బుకింగ్‌ల పేరుతో మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మోసగాళ్లు ప్రముఖ గ్యాస్ సంస్థల పేర్లతో నకిలీ వెబ్ సైట్లు, లింకులు సృష్టించి అమాయకులను మోసం చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. మోసగాళ్లు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్,భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థల పేర్లను ఉపయోగిస్తూ నకిలీ వెబ్‌సైట్లు రూపొందిస్తున్నారు. ఈ వెబ్ సైట్ల ద్వారా తక్కువ ధరకు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని, ప్రత్యేకఆఫర్లు ఉన్నాయని చెప్పి ఆకర్షిస్తున్నారు. మోసగాళ్లు పంపే లింకులపై క్లిక్ చేసిన వెంటనే వినియోగదారుల వ్యక్తిగత వివరాలు, బ్యాంకు సమాచారం సేకరించి డబ్బులు దోచుకుంటు న్నారు. కొన్ని సార్లు ముందస్తు చెల్లింపులు తీసుకొని గ్యాస్ సరఫరా చేయకుండా మోసాలకు పాల్పడుతున్నారు.

### పోలీసులు సూచించిన జాగ్రత్తలు :

గ్యాస్ బుకింగ్ కోసం ఎల్లప్పుడు అధికారిక యాప్‌లు, లేదా అధికారిక వెబ్‌సైట్లు లేదా ఆథ్రైజ్డ్ పంపిణీ దారుల ద్వారా మాత్రమే ఎల్పిజి బుక్ చేసుకోవాలని తెలియని నెంబర్ల నుంచి వచ్చే లింకులు, మెసేజ్‌లను నమ్మకూడదు. బ్యాంకు వివరాలు ఓటీపీ, యూపీఐ, పిన్ లేదా సీవీవీలను ఎవరితోనూ పంచుకో కూడదు.నమ్మి క్లిక్‌చేశారో ఖాతాఖాళీ. డబ్బు ట్రాన్స్‌పార్మర్ చేశారో ఇక తిరిగి రాదు. మొబైల్ స్విచ్ ఆఫ్ చేస్తారు. చివరకు మోసపోయారని గ్రహిస్తారు. అనుమానస్పద లావాదేవీలు జరిగితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు.







### దోర్నాల ఎస్సై ఎస్.వెంకట రమణయ్య హెచ్చరిక :

సులభంగా డబ్బు ఆదా అవుతుందని ఆశపడి తెలియని లింకులు క్లిక్ చేస్తే నష్టపోవాల్సి వస్తుంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఈ నకిలీ లింకులు పట్ల జాగ్రత్తలు వహించి ఇలాంటి మోసాలకు గురి కాకుండా ఉండాలని ఎస్సై వెంకటరమణయ్య సూచించారు.

7_7.qxd 3/22/2026 11:17 PM Page 1



# సేవాభావం చాటిన దాతలు

## - మందుల సామాగ్రి అందజేత



**వేటపాలెం, మార్చి 22, ప్రభాతవార్త**
మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో ప్రజలకు నిరంతరం ఆరోగ్య సేవలు అందిస్తున్న పమిడాల చెంచయ్య- రాఘవమ్మ ట్రస్టుకు స్థానిక దాతలు సహాయం అందించారు. వేటపాలెంకు చెందిన జిడుగు నాగేశ్వరరావు, చుండూరి లక్ష్మమ్మ, చుండూరు సునీత, అందె రవి, కత్తుల బూచి, వడ్డే శేషయ్య, బొడ్డు సుబ్బారావు, జిలేబి కిరణ్, ఎమ్మార్వో కార్యాలయంలో అటెండర్‌గా పని చేస్తున్న మోహన్ కలిసి సామాజిక సేవా భావంతో రూ.5వేలు విలువైన డ్రెస్సింగ్ సామాగ్రిని ఆదివారం ట్రస్టుకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు దాతల సేవాభావాన్ని కొనియాడుతూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇలాంటి సహాయ సహకారాలు ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు.

# 216 బైపాస్‌లో భారీ ఫ్లెక్సీ బోర్డులు

## - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వాహనదారులు



**వేటపాలెం, మార్చి 22, ప్రభాతవార్త**
మండలంలోని 216 బైపాస్ పొట్టి సుబ్బయ్య పాలెం కటారిపాలెం, అక్కయ పాలెం, చల్లారెడ్డిపాలెం కూడలి వద్ద భారీ ఫ్లెక్సీ బోర్డులు నిలబడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. రాత్రి సమయంలో చీరాల నుండి పొట్టి సుబ్బయ్య పాలెం కటారిపాలెం, వేటపాలెం వెళ్లే వాహనదారులు ఈ ఫ్లెక్సీల వలన రోడ్డు మలుపు నందు ఎదురు వచ్చేవాహనాలు కనబడక ప్రమాదాలకు గురి అవుతున్నామని వాపోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఇచ్చే పోలీసు శాఖ ఇటువంటి భారీ ఫ్లెక్సీలను కూడా తొలగించే చర్యలపై కూడా దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. ప్రధాన కూడలి నుండి వెళ్లే క్రమంలో సరిగా లేని లైట్లుతో దారి కనపడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పంచాయతీ అధికారులు కూడా ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రమాదాలను నివారించాల్సిందిగా వాహన చోదకులు, బాటసారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నెల్లూరు పార్లమెంటరీ కమిటీలో కందుకూరు నేతలు

## - ఆదివారం నెల్లూరు పదవీ బాధ్యతలు స్వీకారం



**కందుకూరు మార్చి 22, ప్రభాతవార్త**
కందుకూరు నియోజకవర్గం నుంచి నెల్లూరు తెదేపాపార్లమెంటరీ కమిటీకి ఎంపికైన పలువురు నేతలు ఆదివారం నెల్లూరులో ప్రమాణస్వీకారం చేశారు. పోకూరు నివాసి ఉన్నం వీరాస్వామి ఉపాధ్యక్షుడిగా, కందుకూరుకి చెందిన చదలవాడ కొండయ్య అధికార ప్రతినిధిగానూ,ఉలవపాడుకి చెందిన దార్ల యల్లమందమ్మ కార్యదర్శిగానూ, ఆత్మకూరుకు చెందిన మద్దసాని మహేంద్ర,షేక్ రూబేలు కార్యనిర్వాహక కార్యదర్శులుగానూ ప్రమాణం చేశారు.వీరిచేత కమిటీ అధ్యక్షుడు బీద రవిచంద్ర పార్టీనియమావళిమేరకు పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తమ ఈ నియామకంకు సహకరించిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు కృతజ్ఞతలన్నారు.పార్టీ అభివృద్ధికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో ఇంటూరి నాగేశ్వరరావును తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని చదలవాడ కొండయ్యతోపాటు పలువురు తెలిపారు. నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమానికి కందుకూరు నుంచి టీడీపీ మండల అధ్యక్షులు మాదాల లక్ష్మినరసింహం,దామా మల్లేశ్వరరావు,రాచగర్ల సుబ్బారావు,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ,రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ముచ్చు శ్రీను, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం,సాయినగర్ డీలరు పసుపులేటి రమణయ్య తదితరులు పాల్గొన్నారు. నేతలుకు అభినందనలు తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేదం

## - కందుకూరు రూరల్ ఎస్సై బాలక్రిష్ణ



**కందుకూరు మార్చి 22, ప్రభాతవార్త**
బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం నిషేదమని కందుకూరు రూరల్ ఎస్సై ఏ.బాలక్రిష్ణ అన్నారు. ఇందుకు పాల్పడినా, సహకరించినా, ప్రోత్సహించినా చట్టరీత్యానేరమని ఆయన తెలిపారు. ఆదివారం కందుకూరు సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు కందుకూరు సిఐ అన్వర్ బాషా ఆధ్వర్యంలో కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలలోని అనుమానిత బహిరంగ మద్యపానం ప్రాంతాలలో ఆయన తన సిబ్బందితో పర్యటించారు. ఆయా ప్రాంతాలను అక్కడి ప్రజల చేత శుభ్రం చేయించారు.ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా అసాంఘిక చర్యలకు పాల్పొడొద్దని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# పేకాట, కోడి పందాలు, క్రికెట్ బెట్టింగ్‌పై

# కట్టుదిట్టంగా చర్యలు చేపడుతున్న పోలీసులు



**ఒంగోలు క్రైమ్ ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఉమ్మడి ప్రకాశం జిల్లా పోలీసులు పేకాట, కోడి పందాల స్థావరాలు, క్రికెట్ బెట్టింగ్‌లపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.ఈ ప్రత్యేక దాడులలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగి, ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఆధునిక సాంకేతికతను వినియోగించారు. అందులో భాగంగా డ్రోన్ కెమెరాలను సమర్థవంతంగా ఉపయోగిస్తూ విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ముఖ్యంగా కొండ ప్రాంతాలు, పొలాలు, చెట్లతో కప్పబడి ఉండే ప్రాంతాలు మరియు సులభంగా గుర్తించలేని రహస్య ప్రదేశాలలో నిర్వహిస్తున్న పేకాట, కోడి పందేల శిబిరాలను గుర్తించడంలో డ్రోన్ కెమెరాలు కీలక పాత్ర పోషించాయి.ప్రకాశం, మార్కాపురం జిల్లా వ్యాప్తంగా 01.02.2026 నుండి ఇప్పటి వరకు 41 పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించి 189 మంది పేకాట రాయుళ్లను అరెస్ట్ చేశారు. వారి నుండి రూ.4,82,394/ నగదును స్వాధీనం చేసుకున్నారు. అలాగే 10 కోడి పందేలు స్థావరాలపై దాడులు నిర్వహించి 84 మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి రూ.2,10,180/ నగదు మరియు కోళ్లు స్వాధీనం చేసుకున్నారు. క్రికెట్ బెట్టింగ్‌పై ఒక కేసు నమోదు చేసి నలుగురిని అరెస్ట్ చేసి, వారి వద్ద 3 ల్యాప్‌టాప్‌లు, 21 సెల్ ఫోన్లు, రూ 24 లక్షల నగదు, ఇతర పరికరాలు మరియు 3 కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు. మట్కా నిర్వహిస్తున్న 5 స్థావరాలపై దాడులు నిర్వహించి 10 మందిని అరెస్ట్ చేసి రూ.15,760/ నగదును స్వాధీనం చేసుకున్నారు .పట్టణాలు మరియు గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ బెట్టింగ్ దుష్ప్రభావాలపై పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, సుమారు 1500 మందికి పైగా యువత మరియు తల్లిదండ్రులకు చట్టపరమైన పరిణామాలు, ఆర్థిక నష్టాలు, కుటుంబాలపై ప్రభావం గురించి వివరించారు. యువత చెడు అలవాట్లకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ, ఆన్లైన్, ఆఫ్‌లైన్ బెట్టింగ్ ప్రమాదాలను వివరించారు. తల్లిదండ్రులు పిల్లలపై పర్యవేక్షణ ఉంచాలని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పేకాట మరియు కోడి పందాలు ఆడే పాత ముద్దాయిలు, నిర్వాహకులను ముందస్తుగా 98 మందిని బైండోవర్ చేయడం జరిగింది.అసాంఘిక కార్యకలాపాలు ఎవరైనా నిర్వహించినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. నేర నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని, శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజలు అప్రమత్తంగా ఉండి తమ పరిసరాల్లో జరుగుతున్న అనుమానాస్పద కదలికలను గమనించాలని సూచించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన ఏ సమాచారం తెలిసినా ప్రజలు వెంటనే డయల్ 112 లేదా పోలీసుల వాట్సాప్ నంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయవచ్చు .

# పి డి సి సి బ్యాంక్ అక్రమాలపై విచారణ అటకెక్కిం




**ఒంగోలు క్రైమ్, ప్రభాతవార్త**
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పరిధిలో జరిగిన అక్రమాలపై చేపట్టిన విచారణకు అర్ధంతరంగా బ్రేకు పడింది. సహకారశాఖ అడిషనల్ రిజిస్ట్రార్ గౌరీశంకర్ని అయిదు నెలల కిందట విచారణాధికారిగా నియమించారు.ఆయన మూడు, నాలుగు పర్యాయాలు జిల్లాకు వచ్చి బ్యాంకులో దస్త్రాలు పరిశీలన జరిపారు. అనంతరం బోగస్ రుణాలపై బ్యాంకు శాఖల ద్వారా నోటీసులు జారీ చేయించారు. కొన్నిచోట్ల దీర్ఘకాలంగా రికవరీకి నోచుకోని రుణాలు ఉన్నట్లు గుర్తించి బాధ్యులకు సంజాయిషీ నోటీసులిచ్చారు. ఈ దశలో విచారణాధికారిపై ప్రభుత్వానికి ఫిర్యాదులందాయి. ఆయన్ని మార్చి కొత్తవారిని నియమించాలని ఫిర్యాదుదారులు కోరారు. విచారణ సక్రమంగా జరగటం లేదని, తీవ్ర జాప్యం జరుగుతోందని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఇతర జిల్లా ఎంపీ కూడా విచారణ అధికారిని మార్చి కొత్తవారిని నియమించాలని లేఖ సమర్పించినట్లు సమాచారం. మొత్తం మీద గౌరీశంకర్ను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ఇదే సమయంలో బ్యాంకుపై వచ్చిన వెంటనే అప్పటి కలెక్టర్ త్రిసభ్య కమిటీని వేసి విచారణ జరిపించారు. వారిచ్చిన నివేదికను బట్టి 51 విచారణ అవసరమని భావించి సహకారశాఖ కమిషనరు నివేదిక పంపారు. రాష్ట్రస్థాయిలోనే విచారణ అధికారిని నియమించాలని కోరారు. దీంతో సహకారశాఖలో ప్రాధాన్య పోస్టులో ఉన్న అడిషనల్ రిజిస్ట్రారు విచారణాంశంపై కలెక్టర్కు లేఖ పంపినట్లు తెలుస్తోంది. బ్యాంకుపై అభియోగాలు నమోదు చేశారు.విచారణ అధికారిని తొలగించాక కొత్తవారి నియామకం జరగలేదు.దీనిలో కలెక్టర్ నిర్ణయం కీలకం కానుంది. ఇక్కడ నుంచి ఇచ్చే సూచనలను పరిగణలోకి తీసుకొని ముందుకెళతారని సమాచారం. అదే స్థాయి హోదా కలిగిన మరో అధికారిని విచారణకు నియమిస్తారా, లేక ఇతర జిల్లాల అధికారికి విచారణ బాధ్యత అప్పగిస్తారా అనేది వేచిచూడాల్సిన అంశం. గత వైకాపా ప్రభుత్వంలో విచ్చలవిడిగా బోగస్ రుణాలు ఇచ్చినట్లు పిర్యాలున్నాయి. ప్రభుత్వ పథకాల మార్గదర్శకాలను పక్కన పెట్టి అనుయాయులకు, నాయకుల సిఫార్సులతో రుణాలు ఇచ్చారు. అవి నిగ్గుతేలితే బ్యాంకు రావాల్సిన బాకీలను చట్టపరంగా రికవరీ చేయడానికి అవకాశం కలుగుతుంది.

## కమ్మవారి సేవా సంఘం వన్ కే

# డోనర్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశం



**ఒంగోలు, ప్రభాతవార్త**
కమ్మవారి సేవా సంఘం వన్ కే డోనర్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశం ఒంగోలు మంగమ్మ కాలేజీ ఎదురుగా గల శ్రీ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వన్ కే డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు పాటిబండ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షుడు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ సంఘం స్థాపించిన 16 నెలలలో వందల మంది విద్యార్థులకు చదువుల నిమిత్తం సహాయం చేయటం స్వయం ఉపాధి నిమిత్తం క్రీడలు వైద్యం వంటి విషయాలలో కేవలం కమ్మవారికే కాకుండా ఇతర వర్గాలలో ఇబ్బంది పడేటువంటి వారికి కూడా సహాయం చేయడం జరిగిందని భవిష్యత్తులో తమ సంఘం ద్వారా మరింత ఎక్కువమందికి సహాయం జరిగేటటువంటి విధంగా క్లబ్ సభ్యులను పెంచుకుంటూ అందరి సహకారంతో మరింత విస్తృతంగా కార్యక్రమాలు చేపడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంఘం చేపట్టేటటువంటి భవిష్యత్ కార్యక్రమాలలో మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. సంఘం ప్రధానకార్యదర్శి అలా హనుమంతరావు మాట్లాడుతూ సివిల్స్, గ్రూప్ 1,2 ఇతర పోటీ పరీక్షలు కి శిక్షణ పొందే వారికి తమ సంఘం నుండి ప్రోత్సహిస్తామని తెలిపారు.వివిధ కళాశాలలో చదివే విద్యార్థుల చదువుల నిమిత్తం 11 లక్షల రూపాయలను అతిధుల చేతుల మీదుగా చెక్కులు అందజేశారు ఈ కార్యక్రమంలో కామని చినబాబు డాక్టర్ మాల్యాద్రి నాయుడు డాక్టర్ కామేపల్లి చంద్రశేఖర్ డాక్టర్ మండవ కమలా సుభాష్ , శ్రీ ప్రతిభ విద్యా సంస్థల చైర్మన్ నల్లూరి వెంకటేశ్వర్లు ,చిడి పోతు వెంకటేశ్వర్లు, మందాడి రాఘవరావు రావుల పద్మజ వడ్డంపూడి సుజాత, ఆర్ల వెంకటరత్నం, రావు మండవ సుబ్బారావు, పోతినేని శ్రీనివాసరావు, గోగినేని శ్రీనివాసరావు బొడ్డపాటి వెంకట్ సంఘ సభ్యులు టీం లీడర్లు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోనీ వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున పాల్గొన్నారు

# శివం శరణాలయంకి ఫ్యామిలీ క్లబ్ రిఫ్రజెంటర్ (ఫ్రిజ్) వితరణ



**ఒంగోలు, ప్రభాతవార్త**
ఒంగోలు సంతపేటలోని శివం శరణాలయంకు ఒంగోలు ఫ్యామిలీ క్లబ్ సభ్యులు ఫ్రిజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యామిలీ క్లబ్ అధ్యక్షులు పి.వి. రాఘవరావు మాట్లాడుతూ ఫ్యామిలీ క్లబ్ స్థాపించి 5 సంవత్సరాల నుండి కంటిన్యూగా ప్రతినెల ఒక చారిటీ (సే వా) కార్యక్రమం నిర్వహించాలని గాంధీ జయంతి రోజు సంకల్పించాం అందులో భాగంగా ప్రతినెలా కూడా ఒంగోలు నగరంలో ఉన్నటువంటి అనాథ శరణాలయాలు, వృద్ధాశ్రమాలు స్వచ్ఛంద సంస్థలకు మేము చేయూతనిచ్చి పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలో బాగా చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందజేస్తున్నాము ఫ్రెండ్స్ క్లబ్ మిత్రులు అందరం కలిసి ప్రతి నెల సేవా కార్యక్రమాలు చేస్తున్నాము. ఈనెల 57వ చారిటీ కార్యక్రమం శివం పౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీ హరి ద్వారా వారి శివం శరణాలయంలో ఫ్రిడ్జ్ మరియు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పండ్లు కాయలు అందచేశాము .మాకు ఆ దేవదేవుని దయవల్ల ఈ జీవితం ఉన్నంతవరకు కూడా సమాజానికి సేవ చేయాలి ప్రార్థించే పెదవులకున్న సేవ చేసే చేతులే మిన్న అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి మాట్లాడుతూ ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వారు మా శివం శరణాలయం కి ఫ్రిడ్జ్ అందించారని ఈ సందర్భంగా ఒంగోలు నగరంలో 300 మంది అనాథలు అన్నదానం చేశారు అని తెలిపారు. ఈ సేవ కార్యక్రమంలో తాళ్లూరి శ్రీనివాసరావు తుమ్మపూడి పాండురంగారావు బి కె వి రమేష్ కోటా కిరణ్ కుమార్ కొత్తూరు వెంకట చంద్రమోళి బైసని శ్రీనివాసరావు టి రామకృష్ణ పి విజయ కృష్ణ కే గోపి తుమ్మపూడి బాబు సొల్లేటి కోదండ రాము వేముల జై శ్రీనివాసరావు నల్లమల్లి రవి పద్మనాభుని రాధాకృష్ణమూర్తి కొత్తూరు వెంకట సురేష్ మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మారెళ్ళ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్‌ల స్ఫూర్తితో

## - డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకి వ్యతిరేకంగా

## - భగత్ సింగ్ 95 వ వర్ధంతి వారోత్సవాలనీ జయప్రదం చేయండి

## - డివైఎఫ్ఐ.ఎస్ఎఫ్ఐ.ఐద్వా. పిఎన్ఎం జిల్లా కమిటీల పిలుపు

**ఒంగోలు, ప్రభాతవార్త**
డివైఎఫ్ఐ. ఎస్ఎఫ్ఐ. ఐద్వా. పిఎన్ఎం ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ 95 వ వర్ధంతి సందర్భంగా వారోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం ఒంగోలు లోని ఎల్బీజీ భవన్ లో కరపత్రాలు నీ ఆవిష్కరిస్తున్న నాయకులు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు వలన కుటుంబాలు యువకులు నాశనం అవుతున్నారని డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాలు అంతంగా భగత్ సింగ్ స్ఫూర్తితో యాంటీ డ్రగ్స్ కి వ్యతిరేకంగా జిల్లాలోని అన్ని కేంద్రాలలో ప్రతిజ్ఞలో చేయాలని వాళ్లు పిలుపునిచ్చారు. దేశం కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ఆయన వర్ధంతి సందర్భంగా విద్యార్థుల యువకులు ప్రతి ఒక్కరు సమాజం మంచి కోసం డ్రగ్స్ కి వ్యతిరేకంగా నిర్వహిస్తున్న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ప్రతిజ్ఞలు చేయాలని వారు పిలుపునిచ్చారు. భగత్ సింగ్ స్ఫూర్తి తోటి దక్షకి వ్యతిరేకంగా పోరాడుతూ ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య స్ఫూర్తితో ప్రతి ఒక్కరు జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే వి పిచ్చయ్య.ఐద్వా జిల్లా కార్యదర్శి కే రమాదేవి. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరస్వామి. పిఎన్ఎం జిల్లా కార్యదర్శి సురేష్.బాలల సంఘం నాయకుడు సిహెచ్ వినోద్.డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ పిఎన్ఎమ్ ఐద్వా నాయకులు కిరణ్.ఆదిలక్ష్మి.రాజారమేష్. పేతురు.ఉబ్బ కోటేశ్వర రావు.ఇంద్రజ్యోతి.దేవా. తదితరులు పాల్గొన్నారు

# మార్కాపురం మండలం,ఇడుపూరు గ్రామ నివాసి సంకుల మల్లయ్య ..హత్యపై సమగ్ర విచారణ జరపాలి

## - కుట్రదారులకు సహకరించిన స్టేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి

## వారి కుటుంబాన్ని ఆదుకోవాలి

## - చందు జనార్దన్‌రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు మరియు ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సంజీవకుమార్ డిమాండ్ చేశారు




**మార్కాపురం మార్చి 22,ప్రభాతవార్త**
ఆదివారంమార్కాపురం జిల్లా మరియు మండలంలో ఇడుపూరు గ్రామంలో నివాసం ఉండే సంకుల మల్లయ్యను ఈనెల 20 వతేదీన శుక్రవారం ఉదయం హత్యకు గురయ్యారు.ఈ సందర్భం గా ఆదివారం వారి గ్రామానికి వెళ్ళి మల్లయ్య కుటుంబాన్ని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్,ఉమ్మడి ప్రకాశం జిల్లా కాపు సంఘం అధ్యక్షులు కొక్కిరాల సంజీవ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమ్మడిశెట్టి శ్రీనివాసరావు మరియు మార్కాపురం కాపు సంఘం నాయకులు పరామర్శించి, దివంగత మల్లయ్యకు సంతాపాన్ని తెలిపి వారికుటుంబానికి సానుభూతిని తెలియచేసారు.అనంతరం మార్కాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మార్కాపురం జిల్లా కాపు సంఘం నాయకులు వంద మంది వరకు సమావేశం అయ్యారు.ఈ సమావేశంలో పాల్గొన్న ముఖ్య కాపు నాయకులందరు కలిసి ప్రధానంగా మూడు డిమాండ్లు చేశారు.1.సంకుల మల్లయ్య హత్య పై సమగ్ర విచారణ జరపాలి. 2 కుట్ర దారులను సంహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి అరెస్ట్ చేయాలి.3.కుట్ర దారులకు సహకరించిన స్టేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.మల్లయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని,లేని పక్షంలో మార్కాపురంలో కానీ లేదా దివంగత మల్లయ్య గ్రామం ఇడుపూరులో నిరసన కార్యక్రమాలు చెయ్యాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.ఈ సమావేశంలో సంకుల సుబ్బారాయుడు,ఆకుల గిరిబాబు,బీమిశెట్టి బాలకోటయ్య,సంకుల మల్లిఖార్జునరావు,భగవాన్, పసుపులేటి శ్రీనివాసరావు,కంభం వెంకట రమణరావు,చేబ్రోలు నాగేశ్వర రావు,రాజా రమేష్ బాబు,మేడిద రంగస్వామి,నరసింహారావు, ఎన్.వి. సురేష్‌బాబు, పెన్నిబోయిన శ్రవణ రావు, పిచ్చయ్య,ఖాసీం,ఇనుపగోళ్ళ వెంకటేశ్వర్లు, కాశీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# 25న జిల్లా పవర్ లిఫ్టింగ్ మరియు బెంచ్ ప్రెస్ సెలక్షన్స్

**ఒంగోలు కలెక్టరేట్ ప్రభాతవార్త**
ప్రకాశం జిల్లా సబ్‌జూనియర్ (బాలురు మరియు బాలికలు), జూనియర్ మరియు మాస్టర్స్ (పురుషులు మరియు మహిళలు) పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ సెలక్షన్స్ తేదీ 25.03.2026 న మధ్యాహ్నం 3:00గంటలకు ఒంగోలులోని భారత జాతీయ వ్యాయామ కళాశాలలో జరుగుతాయి.ఈ ఎంపికలలో ఎంపికైన వారు ఏప్రిల్ 3 నుండి 5 వరకు విజయనగరం జిల్లాలోని జి.ఎం.ఆర్. ఐ.టి. రాజంలో జరిగే రాష్ట్ర స్థాయి క్లాసిక్ (ఉం ఎక్విప్డ్) మరియు ఏప్రిల్ 25 నుండి 27 వరకు గుంటూరు జిల్లాలోని మంగళగిరిలో జరిగే రాష్ట్ర స్థాయి సమకూర్చబడిన సబ్‌జూనియర్ (బాలురు మరియు బాలికలు), జూనియర్ మరియు మాస్టర్స్ (పురుషులు మరియు మహిళలు) పవర్ లిఫ్టింగ్ బెంచ్ ప్రెస్ పోటీలలో పాల్గొనడానికి అర్హులు. సబ్ జూనియర్ కేటగిరీకి 18 సంవత్సరాల లోపు వారు అర్హులు, జూనియర్ (పురుషులు మరియు మహిళలు) కేటగిరీకి 1824 సంవత్సరాల లోపు వారు అర్హులు, మాస్టర్స్ (పురుషులు మరియు మహిళలు) కేటగిరీకి నలభై సంవత్సరాలు పైబడిన వారు అర్హులు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ వయస్సు ధ్రువీకరణ పత్రము (ఆధార్ జిరాక్స్),2 పాస్పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలి. ఇతర వివరాలకు ఫోన్: 8142555000, 9885721140 ప్రధాన కార్యదర్శి జి. భక్త ధ్రువుడు ప్రకాశం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్‌ను సంప్రదించాలని కోరారు.

# CLASSIFFIED

## డాక్యుమెంట్లు పోయినవి

**నాగులుప్పలపాడు మండలం నాగులుప్పలపాడు గ్రామానికి చెందిన జిల్లెల మూడి అంజమ్మ w/o వెంకటేశ్వర్లు అనువారికి సంబంధించి అమ్మనబ్రోలు రిజిష్టారు కార్యాలయంలో రిజష్టరు కాబడిన 604/2013,515/2013 నెంబర్లు గల ఒరిజినల్ డాక్యుమెంట్లు అమ్మనబ్రోలు గ్రామంనుండి నాగులుప్పలపాడు వస్తుండగా మార్గమధ్యంలో పోయినవి , దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు తెలపగలరు.జిల్లెలమూడి అంజమ్మ W/O వెంకటేశ్వర్లు నాగులుప్పలపాడు పోన్ నెంబరు 9866289497**

## కాటమరాజు గంగమ్మ తల్లి ప్రత్యేక పూజల్లో

# వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్

**కనిగిరి, మార్చి 22, ప్రభాతవార్త**





కనిగిరి మండలం నేలటూరి గొల్లపల్లి గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ కాట కోటేశ్వర గంగమ్మ తల్లి తిరుణాల మహోత్సవం సందర్భంగా కాటమరాజు గంగమ్మ తల్లిని దర్శించుకుని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన కోరుకున్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ కాటమరాజు గంగమ్మ తల్లికి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు, నాయకులు ఆయనను దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, గోడి నారాయణరెడ్డి, దేగా పెద్ద నారాయణ, దాసరి మాల్యాద్రి, బైలడుగు రమణయ్య, మీతుకుల్ల శ్రీనివాసులు, పల్లపాటి చిన్న మాలకొండయ్య, సిద్ధపరెడ్డి వెంకట నరసారెడ్డి, బీరం మల్లిఖార్జున, దేగ నాగార్జున, మితుకుల్ల వెంకటరావు, పల్లపాటి హరికృష్ణ, కాసుల వెలుగొండ రాయుడు, పలపాటి చక్రి, బైలడుగు గణేష్, మిత్రుల ప్రాకర్, మల్లపాటి అబ్రహం, ముల్లపాటి చిన్న రోశయ్య, ముళ్లపాటి మోషే, తమ్మినేని శివరామిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బింగనపల్లి పెద్ద నాగూర్, బింగనపల్లి రఫీ, గంగసాని నారాయణరెడ్డి, మల్లెబోయిన చిరంజీవి, ముళ్ళపాటి జయరావు తదితరులు పాల్గొన్నారు.

## చాగంరెడ్డి గృహప్రవేశానికి హాజరైన వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి దద్దాల

**కనిగిరి, మార్చి 22, ప్రభాతవార్త**



కనిగిరి మండలం గురువాజిపేట గ్రామానికి చెందిన చాగంరెడ్డి రామకృష్ణారెడ్డి, జ్యోతి దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఇంట్లో అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భం వారి కుటుంబానికి ఐశ్వర్యం, ఆనందం తీసుకురావాలని, అన్ని కష్టాలు తొలగి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, రాగిపిండి మధు, అంబటి వీర నాగిరెడ్డి, కుమ్మరికుంట రవి, సౌందర్య, రెక్కల మాలకొండారెడ్డి, మూలే నారాయణరెడ్డి, పల్నాటి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ ఆవుల కృష్ణారెడ్డి, అంకేపల్లి తిరుపతయ్య, అంకేపల్లి ముసలయ్య, చాగంరెడ్డి పెద్ద నారాయణ, చాగంరెడ్డి చిన్న నారాయణ, కొప్పర్తి నాగార్జున, రాగిపిండి రమేష్, చాగంరెడ్డి చిన్న వెంకటేశ్వర్లు, శనివారపు రమణయ్య, చాగంరెడ్డి రాజారెడ్డి, కొప్పర్తి నాగిరెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, సంగీతం భాస్కర్, చాగంరెడ్డి నాగయ్య, దుగ్గిరెడ్డి వెంకట సుబ్బయ్య, కుమ్మరికుంట రోశయ్య, షడ్రక్, ఆదాము, తిరుపాలు, బలరాం, గురవయ్య, గంగయ్య, ప్రభుదాసు, జయరావు, అంకయ్య, సాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యపై ఉచిత అవగాహన సదస్సు

### - ఇంటర్మీడియట్ పరీక్షలు రాసిన విద్యార్థులకు శుభవార్త

**కనిగిరి, మార్చి 22, ప్రభాతవార్త**



ఇంటర్ పూర్తి చేసి ఇంజనీరింగ్‌లో చేరదలచిన విద్యార్థులకు, అలాగే వారి తల్లిదండ్రులకు ఇంజనీరింగ్ విద్యపై ఉచిత అవగాహన కార్యక్రమాన్ని ఐడియల్ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ బ్రాంచీల ఎంపిక, సరైన కళాశాల ఎంపిక, వెబ్ కౌన్సిలింగ్ విధానం వంటి ముఖ్యాంశాలపై అధ్యాపకులు సమగ్ర అవగాహన కల్పిస్తారు. విద్యార్థులు, తల్లిదండ్రులు తమకు ఉన్న సందేహాలను నిపుణులైన కళాశాల అధ్యాపకులతో నేరుగా నివృత్తి చేసుకునే అవకాశం కల్పించబడుతుంది. ఈ ఉచిత అవగాహన సదస్సు మంగళవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఐడియల్ కంప్యూటర్స్‌లో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులకు లక్కీ డీప్ ద్వారా ఆకర్షణీయమైన బహుమతి కూడా అందజేయబడుతుందని సంస్థ డైరక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బూరేపల్లి కాలనీలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ముమ్మర కార్డెన్ సెర్చ్

### - పలు కాలనీలలో ఇంటింటా తనిఖీలు

### - ఒంగోలు డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ శేషగిరిరావు, మద్దిపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ సూర్య పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహణ



**సంతనూతలపాడు(మద్దిపాడు), మార్చి 22, ప్రభాతవార్త**

మద్దిపాడు మండలం బూరేపల్లి కాలనీలో ఆదివారం నాడు ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.శేషగిరిరావు ఆధ్వర్యంలో మద్దిపాడు ఎస్సై జి.వెంకట సూర్య, ఒంగోలు డివిజన్ పరిధిలోని పలువురు ఎస్సైలు, పోలీసు సిబ్బంది ముమ్మర కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తనిఖీలు చేపట్టారు. ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చారా, సంఘ విద్రోహ శక్తులు గ్రామంలో ఉన్నారా అనే ప్రక్రియపై పోలీసు సిబ్బంది తనిఖీలు చేశారు. సైబర్ నేరాలు, గంజాయి, మైనర్ బాలికలపై అత్యాచారాలు, హత్యలు, మహిళలపై అఘాయిత్యాలు, హెల్మెట్ ధరించకపోతే వచ్చే ప్రమాదాలు తదితర వాటిపై ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి, తదితర మత్తు పదార్థాలు సేవించరాదని ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ దరించి ప్రమాదాల నుండి విముక్తి పొందాలని డీఎస్పీ శ్రీనివాసరవు కోరారు. ఈ సందర్భంగా లైసెన్సులు, వామన పత్రాలు లేని మోటారు సైకిల్స్, ఆటోను పోలీసు సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. ఈ తనిఖీల ప్రక్రియలో ఒంగోలు సబ్ డివిజన్ పరిధిలోని పదిమంది సబ్ ఇన్‌స్పెక్టర్, 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మద్దిపాడు ఎస్సై జి.వెంకట సూర్య ఈ సదర్భంగా వాహనదారులకు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు పట్ల అవగామన కల్పించారు. లైసెన్సులు లేని 15 వాహనాలను ఈ సందర్భంగా స్వాధీనపరుచుకున్నారు.



## మళ్ళోచ్చే విద్యా సంవత్సరం నాటికి స్కూళ్ళు అన్ని హంగులు ఉండేలా ఏర్పాటుకు కృషి చేయాలి

### - తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి




**యర్రగొండపాలెం, మార్చి 22, ప్రభాతవార్త**

మళ్ళోచ్చే విద్యా సంవత్సరం నాటికి యర్రగొండపాలెం నియోజకవర్గంలోని పాఠశాలలు సర్వ హంగులతో ఉండాలని యర్రగొండపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్‌బాబు తెలిపారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులతో మార్కాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో సమావేశమైన నియోజకవర్గ బాధ్యులు స్కూల్స్ పున:ప్రారంభానికి ముందుగా అన్ని విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో ఉండాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలో స్మార్ట్ కిచెన్ ఏర్పాటు, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ మంచినీటి వాటర్ ప్లాంట్స్ నిర్వహణ స్కూల్ భవనాల రిపేర్లు హైస్కూల్లో డ్రైవింగ్ హాల్ నిర్మాణాలు ఉండాలని, విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ఆదేశిస్తున్నట్లు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య- ప్రతి పాఠశాలకు పూర్తి సదుపాయాలు ఉండేలా విద్యా రంగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎంఈఓలు పి.ఆంజనేయులు, మల్లు నాయక్, మస్తాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీల్లో ప్రతిభ చూపిన గీతాంజలి విద్యార్థులు

### - విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ పోలా వెంకట సుబ్బారెడ్డి అభినందనలు

**గిద్దలూరు, మార్చి 22 ప్రభాతవార్త**

విశ్వం ఎడ్యుకేట్ ఆధ్వర్యంలో గుంటూరులో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి స్పెల్లింగ్ బి పోటీల్లో గిద్దలూరు పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారు. పోటీల్లో వివిధ తరగతులకు చెందిన సుమారు 120మంది విద్యార్థులు పాల్గొనగా గీతాంజలి పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రతిభ చూపారు. పాఠశాలకు చెందిన పివిఆర్ఎస్ఎస్ తన్విత్ (2వ తరగతి) కేటగిరి-1లో, కె పర్ని్క (4వ తరగతి) కేటగిరి-2లో, ఎస్ రిశ్వంత్ సాయి (7వ తరగతి) కేటగిరి-3లో ప్రతిభ చూపి విజేతలుగా నిలవగా విశ్వం ఎడ్యుటెక్ నిర్వాహకులు పిచ్చుకల ప్రసాద్ విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేసి ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పోటీల్లో ప్రతిభ చూపి విజేతలుగా నిలిచి అవార్డులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పోలా వెంకట సుబ్బారెడ్డితోపాటు ప్రధానోపాధ్యాయులు శివపురం శ్రీనివాసులు, ఆంగ్లం ఉపాధ్యాయురాలు ఏ విజయలక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీ కోటా సత్యమాంబ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**కంభం, మార్చి 22 ప్రభాతవార్త**



కంభం పట్టణంలో వెలిసిన శ్రీ కోటా సత్యమాంబా దేవి ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ కోటాసత్యమాంబదేవి అమ్మవారు భక్తులకు కామాక్షిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. కంభం, అర్ధవీడు, బేస్తవారి పేట మూడు మండలాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు, చీరలు, గాజులు సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. నూతనంగా వాహనాలు కొనుగోలు చేసిన వారు అమ్మవారి దగ్గర వాహనాలు నుంచి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి నామస్మరణతో దేవాలయ ప్రాంగణం మారుమోగింది.

## రుద్రపాటి జాన్సన్ రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన ఇన్‌చార్జి దద్దాల

**హనుమంతునిపాడు, మార్చి 22, ప్రభాతవార్త**



హనుమంతునిపాడు మండలం ఉమ్మనపల్లి పంచాయతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త అయిన రుద్రపాటి మార్టిన్- మార్తమ్మల కుమారుడు జాన్సన్ బ్లడ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్ హాస్పిటల్లో చికిత్స చేయించుకుంటున్న జాన్సన్ వైద్య చికిత్స ఖర్చుల నిమిత్తం. కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాన్సన్ తల్లి మార్తమ్మకి కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, తెల్లగడ్డ వెంకట్రావు, కొదమల జకరయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## నేడు గోమాతలకు శ్రీమంతం

**మార్టూరు, మార్చి 22, ప్రభాతవార్త**

శ్రీకృష్ణ పిరమిడ్ గో సంరక్షణ సేవా సమితి మార్టూరు గోశాల నందు సోమవారం 14వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు, గోమాతలకు శ్రీమంతం జరుపబడును. అనంతరం అన్న ప్రసాద వితరణ జరుగును. కావున భక్తులు విచ్చేసి ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని గోశాల వ్యవస్థాపకులు పొత్తూరి సుబ్బారావు కోరారు.

# కందుకూరులో బీటీప కరపత్రం ఆవిష్కరణ

**కందుకూరు మార్చి 22, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం నిమిత్తం ఆదివారం కందుకూరులో కొరకు బిటిప ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులు మందూరి రమణయ్య మాట్లాడుతూ రాష్ట్రం లోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నో సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్లో ఉన్నాయన్నారు. వీటి పరిష్కారనిమిత్తం 23వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దశలవారీ పోరాటంలో బాగంగా కరపత్రం ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లగుంట మోహనరావు జిల్లా ఉపాధ్యక్షుడు కల్లగుంట ఎల్లమంద డివిజన్ ప్రధాన కార్యదర్శి కొప్పులు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**సింగరాయకొండ,మార్చి 22, ప్రభాతవార్త**



గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఈ సంఘటన ఆదివారం రాత్రి కనుమల్ల-కలికివాయి జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. సింగరాయకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డీపాలెనికి చెందిన కోనంకి కొండల్ (45) కనుమల్ల నుంచి కలికివాయి వైపు ఎమర్జెన్సీ ల్యాండింగ్ మార్గంలో నడుచుకుంటూ వెళ్తుండగా, పోలేరమ్మ గుడి సమీపంలో ఒంగోలు వైపు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన కొండల్ ఘటనాస్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్సై మహేంద్ర సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు యస్ఐ తెలిపారు.

# కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్ దురుసు ప్రవర్తన

### - ఏపీఆర్టీసీ డ్రైవర్‌పై భౌతిక దాడి, ఆపై ఏపీ డ్రైవ్‌ను బలవంతంగా ఈడ్చుకుని కర్ణాటక బస్సులో ఎక్కించి తీసుకెళ్లిన ఘటన

**పెద్దదోర్నాల, మార్చి 22, ప్రభాతవార్త**

శ్రీశైలం ఘాట్ రోడ్డులో సైడు ఇచ్చే క్రమంలో ఉద్రిక్తతకు దారి తీసిన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ(కేఎస్ఆర్టీసీ) బస్సు డ్రైవర్ దురుసుగా ప్రవర్తించి ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ(ఏపీఎస్ఆర్టీసీ) డ్రైవర్‌పై దాడి చేసిన సంఘటన కలకలం రేపింది. శ్రీశైలం నుండి ఘాట్ రోడ్లో ప్రయాణం సాగిస్తుండగా కేఎస్ఆర్టీసీ బస్సుకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్ సైడు ఇవ్వలేదని కోపగించిన కర్ణాటక బస్సు డ్రైవర్ వేగంగా వచ్చి ఏపీఎస్ ఆర్టీసీ బస్సు ముందు సైడు నిలిపి ఏపీ ఆర్టీసీ డ్రైవర్‌పై భౌతిక దాడి చేశారు. దీనికి తోడు బస్సులోని కర్ణాటక ప్రయాణికులలో కొంత మంది మహిళలు కూడా ఏపీ డ్రైవర్‌ను చెప్పులతో చేతులతో దాడి చేశారు. బలవంతంగా కర్ణాటక బస్సు ఎక్కించి ఏపీ డ్రైవర్‌ను తీసుకెళ్తున్నారు. మార్గ హక్కుల విషయంలో డ్రైవర్ల మధ్య వాగ్వివాదం మొదలైంది. కర్ణాటక ఆర్టీసీ బస్సు డ్రైవర్ తీవ్ర ఆగ్రహంతో ఆంధ్ర ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి చేశాడు. అంతటితో ఆగకుండా బాధిత డ్రైవర్‌ను బలవంతంగా బస్సు ఎక్కించుకుని వెళ్లారు. ఈ ఘటనతో ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయంపై ప్రయాణికులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో శ్రీశైలం పోలీసులు దోర్నాల పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న దోర్నాల ఎస్సై ఎస్.వెంకట మణ సిబ్బందితో వెళ్లి దోర్నాలలో కేఎస్ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకుని సున్నిపెంట పోలీసులకు రిఫర్ చేశారు. ఈ సంఘటనతో శ్రీశైలం ఘాట్ రోడ్డులో రెండు గంటల పాటు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం కలిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌ను తొలగించారు. కేసు నమోదు చేసి జరిగిన సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.








## పొగాకు బ్యారన్ దగ్ధం

### - రూ.4 లక్షల పైగా నష్టం



**కొనకనమిట్ల, మార్చి 22, ప్రభాతవార్త**

పొదిలి మండలం మూగచింతల గ్రామంలో తిరగాబత్తిన నరసమ్మ, రవి బాబులకు చెందిన పొగాకు బ్యారన్ ఆదివారం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి దగ్ధమైంది. సుమారు 1200 పొగాకు కర్రలు, టయర్లు, గొట్టాలు కాలిపోయాయి. సుమారు రూ.4లక్షల మేర నష్టం జరిగిందని బాధితులు వాపోయారు. సమాచారం అందుకున్న కనిగిరి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలు ఆర్పింది. అగ్నిమాపక సిబ్బంది శ్రమించి మంటలు ఆర్పారు. అప్పటికే పూర్తిగా తగలబడి పోయి నష్టం వాటిల్లిందని బాధితులు అంటున్నారు.

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు



**బల్లికురవ, మార్చి 22, ప్రభాతవార్త**

రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం అద్దంకి పట్టణంలో పర్యటించనున్నారు. ఉదయం 10గంటలకు పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్(కమ్యూనిటీ హెల్త్ సెంటర్) సందర్శిస్తారు. అనంతరం 10.30గంటలకు అద్దంకి మున్సిపల్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగులకు ఉచిత స్కూటీలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని కార్యాలయ వర్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నేతలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సమస్యలపై అవగాహనతోనే హక్కులను సంరక్షించుకోగలం

### - నంద్యాల జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనాల రవికాంత్ బాబు

**గిద్దలూరు, మార్చి 22, ప్రభాతవార్త**

క్షేత్రస్థాయిలో సమస్యల పట్ల అవగాహన పెంచుకోవడం ద్వారానే హక్కులను సంరక్షించుకోగలమని నంద్యాల జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనాల రవికాంత్ బాబు పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలో ఆదివారం దళిత, గిరిజన సామాజిక వర్గాల సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు మరియు చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో వాటిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్సీఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ధనాల రవికాంత్ బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఎదురవుతున్న సమస్యలను విజిలెన్స్ కమిటీ దృష్టికి తీసుకువచ్చి, బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు. నాయకులు మాట్లాడుతూ రవికాంత్ బాబు విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అణగారిన వర్గాల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని కొనియాడారు. వారి నాయకత్వంలో దళిత, గిరిజన వర్గాలకు మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నంద్యాల జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నిరంతరం దళిత, గిరిజనుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ధనాల రవికాంత్ బాబును గిద్దలూరు పట్టణంలో దళిత సామాజిక వర్గ నాయకులు ఘనంగా సన్మానించారు. సమాజ సేవలో రవికాంత్ బాబు చూపుతున్న చొరవను, బాధ్యతాయుతమైన పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరుకు చెందిన ప్రముఖ దళిత నాయకులు పెరిక జయరావు, ఆచారి, విజయపాల్, వెంకటసుబ్బయ్య, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



